# అఖండ మెజార్టీ కట్టబెట్టండి

**బీఆర్ఎస్ మానకొండూర్ అభ్యర్థి, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్**



పారువెల్ల లక్ష్మీగణపతి ఆలయంలో ముడుపు కడుతున్న రసమయి, పూలు చల్లి స్వాగతం పలుకుతున్న మహిళలు

గన్నేరువరం, అక్టోబర్ 30: అసెంబ్లీ ఎన్నికల్లో మూడో సారి కూడా తనను ఆశీర్వదించి అఖండ మెజార్టీ అందించాలని బీఆర్ఎస్ మానకొండూర్ అభ్యర్థి, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఓటర్లను అభ్యర్థించారు. కాంగ్రెస్ మోసపూరిత హామీలు నమ్మి ఆగం కావొద్దని సూచించారు. సోమవారం గన్నేరువరం మండలం పారువెల్ల గ్రామంలోని శ్రీలక్ష్మీగణపతి ఆలయాన్ని ఆయన సందర్శించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి, ముడుపుకట్టి ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. అనంతరం మండలంలోని యస్వాడ, గోపాల్‌పూర్ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రసమయి బాలకిషన్ మాట్లాడుతూ, ప్రజలు 'సారూ.. కారూ.. కేసీఆర్ సర్కారు'అనే నినాదంతోనే ముందుకెళ్తున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకుల మాటలకే గ్యారెంటీ లేదని.. ఇక ఆరు గ్యారంటీలకు గ్యారంటీ ఏమిటని ప్రశ్నించారు. కరోనా సమయంలో ఆ పార్టీ నాయకుడు కవ్వంపల్లి ఎక్కడ ఉన్నాడు.. అప్పుడు నియోజకవర్గ ప్రజలు గుర్తుకు రాలేదా? అని ప్రశ్నించారు. కవ్వంపల్లి ప్రజలపై ప్రేమ ఉంటే ఎందుకు ఉచితంగా వైద్యం చేయలేదని నిలదీశారు. పారువెల్ల నుంచి వడ్లూరు గ్రామానికి రోడ్డు, చెరువు మత్తడిపై బ్రిడ్జి నిర్మాణం చేయిస్తానని హామీ ఇచ్చారు. బెజ్జంకి మండల కేంద్రానికి చెందిన యాదవ, పద్మశాలీ సంఘాల నాయకులు పలువురు, బీఎస్పీ నాయకులు, వీరపూర్ గ్రామానికి బీజేపీ కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. ప్రచారానికి వచ్చిన రసమయి బాలకిషన్‌కు ఆయా గ్రామాల్లో మహిళలు బతుకమ్మలు, బోనాలతో ఘనస్వాగతం పలికారు. బొట్టుపెట్టి, మంగళహారతులు పట్టారు. కార్యక్రమంలో జడ్పీటీసీ రవీందర్ రెడ్డి, ఎంపీపీ మల్లారెడ్డి, సర్పంచ్ మోహన్ రెడ్డి, పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు బద్దం తిరుపతి రెడ్డి, మహేందర్, సురేశ్, రెడ్డి, రాములు పాల్గొన్నారు.

## లక్ష మెజార్టీయే లక్ష్యంగా పనిచేయాలి


మాట్లాడుతున్న ఏఎంసీ చైర్మన్ జహంగీర్, డీసీసీబీ డైరెక్టర్ అంజిరెడ్డి

ములుగు, అక్టోబర్ 30: గజ్వేల్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, సీఎం కేసీఆర్‌కు లక్ష ఓట్ల మెజార్టీ అందించడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఏఎంసీ చైర్మన్ జహంగీర్, డీసీసీబీ డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి పిలుపునిచ్చారు. ములుగు మండల పరిధిలోని బండమైలారంలో సోమవారం కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటేసి కేసీఆర్‌కు భారీ మెజార్టీ అందించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ యూత్ వింగ్ ఉపాధ్యక్షుడు జుబేర్‌పాషా, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ సలీం, ఎంపీపీ పెద్దబాల్ లావణ్య అంజన్‌గౌడ్, జడ్పీటీసీ నర్సంపల్లి జయమ్మ అర్జున్‌గౌడ్, పీఏసీఎస్, ఏఎంసీ, ఎంపీపీ ఉపాధ్యక్షుడు నరేశ్‌గౌడ్, భూపాల్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి, సర్పంచ్, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షులు గణేశ్‌గుప్తా, లింగారెడ్డి, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు జగదీశ్వర్‌రెడ్డి, రోటరీ క్లబ్ అధ్యక్షుడు కుక్కల బాబుగౌడ్, బీసీ సెల్ నాయకుడు శ్రీనివాస్‌గౌడ్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## తనిఖీల్లో రూ.6 లక్షలు స్వాధీనం

గజ్వేల్, అక్టోబర్ 30: గజ్వేల్ పట్టణంలోని పిడిచెడ్ రోడ్డులో సోమవారం వాహనాలను తనిఖీ చేసిన స్థానిక పోలీసులు రూ.6లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో డబ్బును స్వాధీనం చేసుకున్నారు.

## అభివృద్ధి ప్రదాతకు ఓటేయాలి


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ పాతూరి సుధాకర్‌రెడ్డి

గజ్వేల్, అక్టోబర్ 30: సీఎం కేసీఆర్‌కు భారీ మెజార్టీ వచ్చేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలని మాజీ ఎమ్మెల్సీ పాతూరి సుధాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని పదో వార్డులో ముఖ్య కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి వార్డు నుంచి మెజార్టీ వచ్చేలా చూడాలన్నారు. గజ్వేల్ పట్టణం నుంచి ఎక్కువ సంఖ్యలో ఓట్లు బీఆర్ఎస్‌కే పడేలా చూడాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, వైస్ చైర్మన్ జకియొద్దీన్, కౌన్సిలర్ రహీం, కోఆప్షన్ సభ్యుడు ఇస్మాయిల్, పట్టణ అధ్యక్షుడు నవాజ్, సీనియర్ నాయకులు ఆకుల దేవేందర్, నర్సింగరావు, గంగిశెట్టి రాజు తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా బీఆర్ఎస్ నేతల ప్రచారం

తూప్రాన్/మనోహరాబాద్, అక్టోబర్ 30: గత కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వ దవాఖానలు పందికొక్కులకు ఆవాసాలుగా ఉండేవని, నేడు సీఎం కేసీఆర్ కార్పొరేట్ స్థాయి దవాఖానలు నిర్మించారని రాష్ట్ర ఫుడ్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గంగుమల్ల ఎలక్షన్‌రెడ్డి, టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ భూపతి రెడ్డి, రాష్ట్ర నాయకులు శేఖర్‌గౌడ్, కేసీఆర్ సేవాదల్ ప్రధాన కార్యదర్శి మహిపాల్‌రెడ్డి అన్నారు. మనోహరాబాద్ మండలం పాలాటలో సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నాయకులు పెంటాగౌడ్, పాలాట రమేశ్, భిక్షపతి, సుధాకర్, నరేందర్, మహేందర్ పాల్గొన్నారు. తూప్రాన్ మున్సిపాలిటీలో బీఆర్ఎస్ నాయకులు రెండో వార్డులో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాఘవేందర్‌గౌడ్, పట్టణ అధ్యక్షుడు సతీశ్ చారీ, వైస్ చైర్మన్ శ్రీనివాస్, కౌన్సిలర్ మామిడి వెంకటేశ్, నాయకులు సత్యలింగం, కృష్ణ, సత్తార్, ఉపేందర్ పాల్గొన్నారు.

## గడప గడపకూ బీఆర్ఎస్ మ్యానిఫెస్టో

జగదేవ్‌పూర్ అక్టోబర్ 30: సీఎం కేసీఆర్‌ను లక్షకు పైగా ఓట్లతో గెలిపించడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పని చేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణశర్మ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు బుద్ద నాగరాజు అధ్యక్షతన నిర్వహించిన బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. సీఎం కేసీఆర్ తొమ్మిదేండ్ల పాలనలో ప్రతి గడపకూ బీఆర్ఎస్ సంక్షేమ ఫలాలు అందాయన్నారు. నవంబర్ 1న కొండపోచమ్మ ఆలయం వద్ద పూజలు నిర్వహించి ప్రచారం ప్రారంభిద్దామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బాలేశంగౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, ఆత్మ కమిటీ చైర్మన్ గుండా రంగారెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు నరేష్, మండల కోఆప్షన్ సభ్యుడు ఎక్బాల్, ఎంపీటీసీ కవిత, మాజీ సర్పంచ్ కరుణాకర్, నాయకులు మహేశ్, వెంకట్ రెడ్డి, కనకయ్య, మల్లేశం తదితరులు ఉన్నారు.

## బీఆర్ఎస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం


ఎఫ్‌డీసీ చైర్మన్‌కు తీర్మాన ప్రతిని అందజేస్తున్న సింగారం గ్రామస్తులు

గజ్వేల్, అక్టోబర్ 30: తెలంగాణలో బీఆర్ఎస్‌తోనే అన్ని వర్గాలకు సరైన న్యాయం జరుగుతుందని ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆర్‌అండ్ఆర్ కాలనీలోని సింగారం గ్రామస్తులు కాంగ్రెస్, బీజేపీ నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. సీఎం కేసీఆర్‌కు తమ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు ఏకగ్రీవ తీర్మానపత్రాన్ని ఎఫ్‌డీసీ చైర్మన్‌కు అందజేశారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి రాష్ట్ర కమిటీ సభ్యుడు దేవీ రవీందర్, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, ఆత్మ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, కౌన్సిలర్ గుంటుక రాజు, సింగారం గ్రామస్తులు హైదర్ ఎక్బాల్, హైదర్ పటేల్, రాజు, గులాం తదితరులు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు**

గజ్వేల్, అక్టోబర్ 30: గజ్వేల్ పట్టణంలోని ఆర్‌అండ్ఆర్ కాలనీకి చెందిన పల్లెపహాడ్ గ్రామస్తులు కాంగ్రెస్, బీజేపీల నుంచి వందలాది మంది యువకులు, గ్రామస్తులు సోమవారం ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. తమ సంపూర్ణ మద్దతు కేసీఆర్‌కే ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ నంధ్య, ఉప సర్పంచ్ నాగరాజు, మాజీ సర్పంచ్ మల్లేశం, మాజీ ఎంపీటీసీ రాములు, నరేశ్ పాల్గొన్నారు.

**కేసీఆర్‌కు పూసల సంఘం మద్దతు**

గజ్వేల్, అక్టోబర్ 30: గజ్వేల్ నియోజకవర్గ పూసల సంఘం సీఎం కేసీఆర్‌కు మద్దతు ప్రకటించింది. సోమవారం గజ్వేల్‌లో జరిగిన కార్యక్రమంలో బీఆర్ఎస్‌కు మద్దతుగా ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డికి ఏకగ్రీవంగా తీర్మానం చేసి ఆ ప్రతిని అందజేశారు.

## కేసీఆర్‌కు జైకొట్టిన కురుమ, ముదిరాజ్‌లు


తీర్మానం చేస్తున్న శేరిపల్లి కురుమ సంఘం సభ్యులు

వర్గల్, అక్టోబర్ 30: తమ మద్దతు మరోసారి సీఎం కేసీఆర్‌కే ఉంటుందని వర్గల్ మండలం శేరిపల్లి గ్రామానికి చెందిన కుర్మ సంఘం, సామలపల్లి గ్రామానికి చెందిన ముదిరాజ్ సంఘం నాయకులు ఏకగ్రీవతీర్మానాలు చేసి ఆ పత్రాలను సోమవారం ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డికి అందజేశారు.

**తిన్నరేవు మరిస్తే ప్రజలు క్షమించరు?**

ఇన్నాళ్లు బీఆర్ఎస్‌లో ఉండి పదవులు అనుభవించి పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడేవారిని ఆయా గ్రామాల ప్రజలు క్షమించరని సిద్దిపేట జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు గుండుకాడి వెంకటేశంగౌడ్, బీఆర్ఎస్ వర్గల్ మండలం వేలూర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు మల్లెల జహంగీర్‌యాదవ్, మైనార్టీ సెల్ నాయకులు షేక్‌చాంద్ పాషా, ఎస్సీ సెల్ విభాగం నాయకులు ఎల్లంకుల నాగరాజు, నాయకులు గోపి అన్నారు. మండంలోని కొంతమంది సర్పంచులు ఆదివారం రాత్రి ప్రత్యేకంగా సమావేశమై పార్టీ మారుతున్నారన్న విషయంపై తీవ్రంగా మండిపడ్డారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఆయా గ్రామాల ప్రజలు క్షమించరన్నారు. కుల, మత, ప్రాంతాలకతీతంగా మూడోసారి కేసీఆర్‌నే ముఖ్యమంత్రి చేసుకోవాలన్నారు.

## మంత్రిని కలిసిన మాజీ సర్పంచ్‌లు


మంత్రి హరీశ్‌రావుతో మాజీ సర్పంచ్‌లు

గజ్వేల్, అక్టోబర్ 30: గజ్వేల్ మండల మాజీ సర్పంచ్‌లు ఏఎంసీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్‌తో కలిసి మంత్రి తన్నీరు హరీశ్‌రావును హైదరాబాద్‌లో కలిశారు. అసెంబ్లీ ఎన్నికల్లో గజ్వేల్ ఎమ్మెల్యేగా కేసీఆర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకునేందుకు తామంతా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు నాగిరెడ్డి, బాలమణి, కొమురయ్య, రాములు, నర్సింలు, సత్యనారాయణ, అశోక్, శ్రీశైలం, మల్లికార్జున్, దుర్గారెడ్డి, రాజాగౌడ్ ఉన్నారు.

## ఎంపీపై దాడి ప్రతిపక్షాల కుట్రే..


సమావేశంలో మాట్లాడుతున్న దేవీ రవీందర్

గజ్వేల్, అక్టోబర్ 30: మెదక్ ఎంపీ, బీఆర్ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై కత్తితో దాడి చేయడం ముమ్మాటికి ప్రతిపక్షాల కుట్రే అని రైతుబంధు సమితి రాష్ట్ర కమిటీ సభ్యుడు దేవీ రవీందర్ ఆరోపించారు. సోమవారం గజ్వేల్‌లో విలేకరులతో మాట్లాడారు. రాజకీయంగా ప్రభాకర్‌రెడ్డిని ఎదుర్కోలేకే దాడి చేశారన్నారు. ప్రజల్లో రోజురోజుకు ప్రభాకర్‌రెడ్డికి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకనే దాడి చేశారన్నారు. ప్రభాకర్‌రెడ్డి ప్రాణాలకు ఎలాంటి ఆపద వచ్చినా ఊరుకునే ప్రసక్తి లేదని హెచ్చరించారు. సమావేశంలో కొండపోచమ్మ మాజీ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు ఇస్మాయిల్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పాల రమేశ్‌గౌడ్, సీనియర్ నాయకులు బొగ్గుల సురేశ్, కృష్ణ, శ్రీధర్ పాల్గొన్నారు.

**ఓటమి భయంతోనే దాడులు**

దుబ్బాకలో బీఆర్ఎస్ విజయం ఖాయమవుతుండడంతోనే ఎంపీ ప్రభాకర్‌రెడ్డిపై దాడికి పాల్పడ్డారని ఆత్మ కమిటీ చైర్మన్ ఉడెం కృష్ణారెడ్డి, పట్టణ అధ్యక్షుడు నవాజ్ ఆరోపించారు. సోమవారం విలేకరులతో మాట్లాడారు. ప్రజలిచ్చే తీర్పుకు సిద్ధంగా ఉండాల్సిన ప్రతిపక్ష పార్టీలు కావాలనే కత్తితో దాడి చేయించాయని ఆరోపించారు. ఇలాంటి దాడుల సంస్కృతికి తెర లేపడం సిగ్గుచేటన్నారు. సమావేశంలో నాయకులు రవీందర్, వెంకటేశం, జిలానీ పాల్గొన్నారు.

## ఓటమి భయంతోనే హత్యాయత్నం


జహంగీర్, ఏఎంసీ చైర్మన్

ములుగు, అక్టోబర్ 30: ఓటమి భయంతోనే మెదక్ పార్లమెంట్ సభ్యుడు, బీఆర్ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై ప్రతిపక్షాల నేతలు హత్యాయత్నానికి దిగజారారని ఏఎంసీ చైర్మన్ జహంగీర్ ఆరోపించారు. ఎవరెన్ని జిమ్మిక్కులు చేసినా దుబ్బాక ప్రజలు బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డికి విజయాన్ని కట్టబెట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. హత్యా రాజకీయాలకు ప్రతిపక్షాలు కుట్రలు చేస్తున్నాయన్నారు. ఇలాంటి దుశ్చర్యను ప్రోత్సహించిన వ్యక్తులు ఎంతటివారైనా తగిన మూల్యం చెల్లించుకోకతప్పదన్నారు.